నవభూమి
జిల్లా అనుబంధం
21 నవంబర్,2024 గురువారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in

### జాకీ పరిశ్రమను మళ్లీ

# తీసుకురండి

- అసెంబ్లీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- ప్రకాష్ రెడ్డి సోదరులు 15కోట్ల కోసం జాకీని వెళ్లగొట్టారు
- 10వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమను మళ్లీ తీసుకురావాలి
- పరిటాల శ్రీరామ్‌తో మంత్రులకు వినతి పత్రం అందజేసిన పరిటాల సునీత

**అనంతపురం బ్యూరో నవంబర్ 20 నవభూమి** రాప్తాడు నియోజకవర్గ ప్రజల వాణిని మరోసారి ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో వినిపించారు. బుధవారం అసెంబ్లీలో జాకీ పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిన అంశం గురించి ప్రస్తావించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన జాకీ సంస్థ రాప్తాడు సమీపంలో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. 2017లో పరిశ్రమ ఏర్పాటు కోసం 27 ఎకరాలను.. ఏపీఐఐసీ ద్వారా ఉత్తర్వులు ఇచ్చినట్టు గుర్తు చేశారు. 129 కోట్లు పెట్టుబడి పెట్టి ఏటా 32.4 మిలియన్ల దుస్తులను తయారు చేసే పరిశ్రమ పనులు కూడా 2018లో ప్రారంభించారన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి.. మిషనరీలను కూడా తీసుకొచ్చిన సమయంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఆసమయంలో అప్పటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు పరిశ్రమ యాజమాన్యం నుంచి 15కోట్లు డిమాండ్ చేశారన్నారు. దీంతో పరిశ్రమ తెలంగాణకు తరలిపోయిందన్నారు. ఈ పరిశ్రమ వలన సుమారు 6వేల మందికి ప్రత్యక్షంగా 4వేల మందికి పరోక్షంగా మొత్తం 10వేల మంది ఉపాధి కల్పించే అవకాశాన్ని కోల్పోయామన్నారు. జాకీ పరిశ్రమ మళ్లీ ప్రారంభించాలని తెలుగుదేశం పార్టీతో పాటు సీపీఐ నాయకులు కూడా చలో జాకీ పరిశ్రమ కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. పోలీసులు చేత అక్రమంగా అరెస్టులు చేయించారన్నారు. ప్రకాష్ రెడ్డి ప్రోద్బలంతో 40మంది టీడీపీ, సీపీఐ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టించారన్నారు. ఇందులో నాతో పాటు పరిటాల శ్రీరామ్, సీపీఐ రామకృష్ణలు కూడా ఉన్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆ రోజు ఎన్ని ప్రయత్నాలు చేసిన జాకీని తిరిగి తీసుకొచ్చే ప్రయత్నం చేయకపోగా.. వేరే గార్మెంట్స్ పరిశ్రమలు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ నేటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా రాని కారణంగా వృథాగా ఉన్నాయన్నారు. అందుకే



చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన నేపథ్యంలో గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలు కొనసాగిస్తూ.. జాకీ పరిశ్రమ తిరిగి వచ్చేలా చూడాలన్నారు. ప్రస్తుతం రాప్తాడు సమీపంలో విలువైన భూములు అందుబాటులో ఉన్నాయని.. ఆ స్థానంలో జాకీ పరిశ్రమ వస్తే 10వేల మందికి ఉపాధి కల్గుతుందన్నారు. జాకీ పరిశ్రమ రాని పక్షంలో మరేవైనా ఇలాంటి పరిశ్రమలే తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సభ అనంతరం గౌరవ స్పీకర్ గారి ఛాంబర్లో పరిటాల శ్రీరామ్ గారితో కలసి భారీ, చిన్న తరహా పరిశ్రమల శాఖల మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ గార్లకు జాకీ పరిశ్రమను తిరిగి రప్పించాలని పరిటాల సునీత వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై మంత్రులు స్పందిస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొనివెల్లి పరిశ్రమలు నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

### సహకార సంఘాల

# పాత్ర ఎంతో కీలకం





### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా

# మహేష్ యాదవ్ ఎంపిక



**దెందులూరు నవంబర్ 20** తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో అలుపెరగని పోరాటం చేసిన టీఎస్ఎన్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దెందులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పెనుబోయిన మహేష్ యాదవ్ కు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నారా లోకేష్ నియమించారు.. దెందులూరు నియోజకవర్గంలోని ఏలూరు పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గా పనిచేస్తున్న పెనుబోయిన మహేష్ యాదవ్ ను యాదవ కార్పొరేషన్ డైరెక్ట్ గా ఎన్నుకోవడంతో దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ . ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కు దెందులూరు గ్రామానికి చెందిన నూతనంగా యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికైన మహేష్ యాదవ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహేష్ యాదవ్కు బొకేను అందించి శుభాకాంక్షలు అందజేశారు. యాదవ సంఘం నాయకులు నాగన్న బోయిన సత్యనారాయణ. ముమ్మడి మోహన్ రావు. పేరం దాసు. నున్న లక్ష్మణ్. ఇప్పిలి వెంకటేశ్వరరావు. కొవ్వలి మాజీ ఎంపీటీసీ గొరిపర్తి శ్రీనివాసరావు తో పాటు పలువురు యాదవ సంఘం నాయకులు టిడిపి జనసేన భాజపా నాయకులు మహేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు.



## వైఎస్ జగన్‌ను కలిసిన మాల మహాసేన జిల్లా కార్యదర్శి గంటా పండు



**దెందులూరు నవంబర్ 20** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో పనిచేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాల మహాసేన సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి గంట పండు మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. పార్టీ అభివృద్ధి సంక్షేమానికి దెందులూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దెందులూరు మండలం, కొత్తగూడెం పంచాయతీ శివారు కొమిరేపల్లి గ్రామానికి చెందిన దళిత సంఘం నేత .మాల మహాసేన సంఘం జిల్లా కార్యదర్శి గంటా పండు తెలిపారు

## ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్అధ్యక్షులు మాసగిరి శ్రీనివాస్ ఉపాధ్యాయులు సన్మానం



**దెందులూరు. నవంబర్ 20 నవభూమి** ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఏలూరు జిల్లా వర్కింగ్ అధ్యక్షునిగా గోపన పాలెం ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మాసగిరి శ్రీనివాస్ నియమితులయ్యారు. బుధవారం గోపన పాలెం ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం జాస్మిన్ ఉపాధ్యాయులు రేఖ లావణ్య తులసి రామకృష్ణ వేద కుమార్ బుల్లియ రాంబాబుఆయనను ఘనంగా సత్కరించారు ఉపాధ్యాయుల సంఘ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి దశాబ్దాలుగా మాసగిరి శ్రీనివాస్ చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా వర్కింగ్ అధ్యక్షునిగా నియమించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు . ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు అమౌంట్ అందజేసి శుభాకాంక్షలను ఉపాధ్యాయులు తెలిపారు

## మిథున్ రెడ్డికు స్వాగతం పలికిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,నవంబర్20,(నవభూమి)::** రాజంపేటపార్లమెంట్ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు,అనంతపురం జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మొట్టమొదటిసారిగా నెల్లూరు జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి వెంకట మిథన్ రెడ్డికు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి.. పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.



### శ్రీ కృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా

# ఎన్నికైన తిరుపతి వాసు

**దెందులూరు నవంబర్ 20.నవభూమి** దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు వేగివాడ గ్రామానికి చెందిన జనసేన నాయకులు తిరుపతి వాసును శ్రీష్ణ దేవరాయ కాపు సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనసేన దెందులూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. వీర మహిళా నియోజకవర్గ నాయకురాలు కొఠారు లక్ష్మి. జనసేన దెందులూరు మండల నాయకులు పూజారి సీతారాం. పలువురు నాయకులు తిరుపతి వాసును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన తిరుపతి వాసు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ కాపు ల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం నాయకులు తిరుపతి వాసును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులుగా తిరుపతి వాసు. ఉపాధ్యక్షులుగా ముడిపూడి వెంకటరామయ్య. ట్రెజరర్ గా సమ్మిటి రాంబాబు. సెక్రటరీగా లింగంపల్లి రామకృష్ణ. సభ్యులుగా నిమ్మన రవికుమార్. మెట్టపల్లి నరేంద్ర. ద్వారా రాజు గోపి. మేకల రామారావు.నవగొపు రామకృష్ణ. సభ్యులను కమిటీని వేగివాడ గ్రామ సర్పంచ్ పంది సూర్యచంద్రరావు శ్రీమతి పద్మావతి వారిని అభినందించారు



### శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో

# మొదటి అంతర్గత వాలీబాల్ పోటీలు

**దెందులూరు నవంబర్ 20 నవభూమి** విద్యార్థులు క్రీడల్లో గెలుపోవటములను సమానంగా స్వీకరించి క్రమశిక్షణ పట్టుదలతో క్రీడల్లో మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని గోపన్న పాలెం లోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతనియల్ అన్నారు. బుధవారం వ్యాయామ కళాశాలలో అంతర్గత కళాశాల పోటీలు వాలీబాల్ పోటీలను ఎస్ నతానియల్ ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో వాలీబాల్ బాలురు విభాగంలో మొదటి మ్యాచ్ లో పోటీబడ్డ రవికుమార్ దయ వర్సెస్ మేజర్ ధ్యానచంద్ టీంలో రవికుమార్ దయ విజేతగా నిలిచారు. మొదటి టీంలో బాలికల విభాగంలో మితాలి రాజ్ వర్సెస్ పివి. సిందు పోటీ పడగా పీవీ సింధు జట్టు విజయం సాధించారు. రెండో మ్యాచ్లో వాలీబాల్ పోటీల్లో బాలుర విభాగంలో మిల్కా సింగ్ వర్సెస్ శ్రీ జేస్ పోటీ పడగా మిల్కా సింగ్ విజయం సాధించారు. రెండు బాలిక విభాగంలో హిమ దాస్ వర్సెస్ సైనా నెహ్వాల్ పోటీ పడగా సైనా నెహ్వాల్ విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి తారకదుర్గ నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). ప్రిన్సిపాల్ డాక్టర్ నతనియల్ అభినందించారు. వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారగాని సత్యనారాయణ. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. తెలుగు యువత నాయకులు బొర్రాచందు. జనసేన నాయకులు మాజీ సర్పంచ్ కొండేటి





హనుమంతు. టిడిపి నేత గణేష్. కళాశాల అంతర్గత పోటీల ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ దిలీప్ సొంగా. వ్యాయామ ఉపాధ్యాయులు రత్నబాబు. విద్యార్థులు పాల్గొన్నారు

# విశ్వ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కోసిగి. నవంబర్20(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని స్థానిక తేరుబజార్ కాంప్లెక్స్ ఆవరణంలో విశ్వమానవ సేవా సమితి ఆధ్వర్యంలో బుదవారం నాడు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం.విజయ వంతం అయింది.రక్తదాన శిబిరం ఏర్పాటు కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా. కోసిగి ఎస్సై చంద్రమోహన్ ఆర్డీటీ స్వచ్చంద్ద సంస్థ ఏ టి ఎల్ కృష్ణయ్య సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 50 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వమానవ సేవా సమితి సభ్యులు బొంపల్లి సరస్వతి బిజె ఈరన్న తాయన్న శ్రీకాంత్ ఖాదర్ బాషా రమేష్ అశోక్ సమితి సభ్యులు కోసిగి మండలం యూత్ సభ్యులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ మానవ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం కు తమవంతుగా ఎల్లప్పుడూ సహాయపడుతూ ఉంటామన్నారు ఎవరికైనా బ్లడ్ అవసరమైతే ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్లను సంప్రదించ˘వలసిందిగా వారుతెలిపారు. 9182880020.7569116157



## తిమ్మన్నగూడెం రామాలయం వద్ద ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం





**దెందులూరు నవంబర్ 20** మండలంలోని చల్ల చింతలపూడి శివారు తిమ్మన్నగూడెం గ్రామంలోని రామాలయం వద్ద అయ్యప్ప మాల ధారుల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అరటి డొప్పలతో అయ్యప్ప స్వామిని 18 మెట్లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు భజన నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ అయ్యప్ప మాల దారులు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామంలో తెల్ల కాకి దర్శనం

### నిజమైన బ్రహ్మంగారి కాలజ్ఞానం

### ప్రజలు సంభ్ర మాశ్చర్యాలకు లోను

**హొళగుంద.నవంబర్ 20 (నవభూమి)** హొళగుంద మండలం గజ్జహల్లి గ్రామంలో బుధవారం ఓ తెల్ల కాకి దర్శనమిచ్చింది. ఈ తెల్ల కాకి సంచారంతో బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైనట్లు గుర్తుకొచ్చాయి. కలియుగంలో విచిత్ర సంఘటనలు వినాశనం దాపురిస్తుందని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తన కాలజ్ఞానంలో తెలియజేసిన సంఘటనలు అనేకం జరుగుతూ ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఆయన తన తాళపత్ర గ్రంథాల ద్వారా తెలిపిన అంశాలలో తెల్లకాకులు సంచరిస్తాయని, వాటి సంచారం, అరుపులతో విశ్వంలో అల్లకల్లోలం చోటు చేసుకుంటుందని, విశ్వం విలవిలలాడే పరిస్థితులు దాపురిస్తాయని చెప్పారు. అలాగే ప్రస్తుతం దర్శనమిచ్చిన తెల్లకాకుల సం చారంతో మండలంలో జరగడం, ప్రస్తుతం పంటలు దెబ్బ తినటం మూలంగా అల్లాడుతున్న పరిస్థితులతో బ్రహ్మంగారి మాటలు నిజమయ్యాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. తెల్లకాకుల సంచారంతో మండలంలో ప్రజలు సంభ్ర మాశ్చర్యాలకు లోనయ్యారు. ఏమి జరుగుతుందోనన్న ఆందోళన కూడా ప్రజల్లో కనిపిస్తోంది.



# సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకం

## జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్

**నెల్లూరు,నవంబర్ 20,(నవభూమి)::** ఆర్థిక అసమానతలు లేని వికసిత భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ పేర్కొన్నారు. ఈనెల14 నుండి నిర్వహించుచున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించారు. తొలుత సహకార వారోత్సవాల ముఖ్యోద్దేశం గురించి జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప వివరించారు. జిల్లాలో సహకార వారోత్సవాలు విజయవంతంగా జరిగాయని, డిజిటలైజేషన్ ప్రక్రియలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి ఐదు స్థానాల్లో నిలిచిందన్నారు. ఇందుకు సంపూర్ణ సహకారాలు అందించినటువంటి జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ లకు కృతజ్ఞతలన్నారు. ఈ ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వికేంద్రీకరణ ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు డిజిటలైజేషన్ ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కంప్యూటరైజేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహిస్తున్న సహకార ఉద్యోగులను అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా పాడి పరిశ్రమ,మత్స్య సంబంధ రంగాల్లో బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో పారదర్శకత ఉండదనే అపోహను పారదోలేందుకు ఉద్యోగులు కష్టపడి పని చేయాలన్నారు. జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు సహకార సంఘాలు మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కంప్యూటరైజేషన్ ప్రక్రియను



విజయవంతంగా పూర్తిచేసిన జిల్లాలోని వివిధ సహకార సంఘాల సి ఇఓలకు జాయింట్ కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు,జిల్లా సహకార ఆడిట్ అధికారి తిరుపతయ్య,డివిజనల్ సహకార అధికారి సుధా భారతి,తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా

# మద్యం సేవిస్తే కఠిన చర్యలు












**కోసిగి.నవంబర్20(నవభూమి )** బహిరంగ ప్రదేశాల్లోనూ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ను ఎవరైనా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై చంద్రమోహన్ లు హెచ్చరించారు. బుధవారం నాడు కోసిగి బస్టాండ్ పరిసర ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను విచారించారు. అలాగే హొటళ్లు, బంకుల యజమానుల తో మాట్లాడుతూ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఎవరిని మద్యం తాగడానికి అనుమతించ వద్దని వారు తెలపడం జరిగింది. అలాగే బస్టాండ్ లో ఆటోలను కూడా సంబంధించిన యజమానులు ఆటోలను ఒక క్రమంలో పెట్టుకోవాలని ప్రజలకు, ఆర్టీసీ బస్సులకు ఎటువంటి అసౌకర్యం కానీ లేదా అంతరాయం కానీ కలుగ జేస్తే కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. కాగా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన బస్టాండ్ పరిసర ప్రాంతాల పై పోలీసులు దృష్టి సారించడం ఎంతో హర్షించదగ్గ విషయం అని పలువురు అంటున్నారు. మట్కా,నిర్వహులకు మద్యం విక్రయాలకు అడ్డాగా మారిన కోసిగి బస్టాండ్ పరిసర ప్రాంతాలపై ఎప్పటికప్పుడు పోలీసులు తనిఖీలు చేస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామాల్లో భారీగా శివ దీక్షలు



**మాడుగుల నవంబర్ 20 నవభూమి** మండలం లోని హర హర మహాదేవ శంభో శంకర ఓం నమ శ్శివాయ అను నామ స్మరణ లతో గ్రామాలు మార్మోగుతున్నాయి.ఈ సంవత్సరం గ్రామాల్లో పరమ శివుడి దీక్షలు భారీ సంఖ్యలో ధరించారు. చిన్న పెద్ద తేడా లేకుండా దీక్షలు ధరించి భక్తులు వారి భక్తి భావాన్ని చాటుకుంటున్నారు.సాక్షాత్తు పరమ శివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక పర్వదినాలు కావడంతో ఈ మాసంలో శివ దీక్షలు ధరించడం శ్రేయస్కరమని భక్తులు విశ్వసిస్తుంటారు. గ్రామంలో ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ భీమ లింగేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకులు జరుగుబిల్లి సుబ్బారావు చేతులు మీదుగా అనేక మంది దీక్షలు ధరించారు. గ్రామంలో పలు చోట్ల శివ దీక్ష పీఠాలు ఏర్పాటు చేసారు. జగ్గన చావిడి వద్ద బలిరెడ్డి సత్యన్నారాయణ , తుడుమ్ వీధిలో కర్రి ప్రకాష్ , ఎం కోడూరు గ్రామంలో అప్పాన కోటేశ్వర రావు , కాతా చిరంజీవి తదితర గ్రామాల్లో గురు శివ దీక్షా దారుల పర్యవేక్షణలో పూజా పీఠాలు ఏర్పాటు చేసి స్వామి వారికి పూజలందిస్తున్నారు.తెల్ల వారు జామున మరియు సాయంకాలం వేళల్లో పలు భజన కార్యక్రమాల్ని నిర్వహిస్తు వారి భక్తి భావాన్ని చాటుకుంటున్నారు.

## ప్రతిఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలి

### సభ్యత్వం పొందిన వారికి పార్టీ అండగా ఉంటుంది

### క్లస్టర్ 3 ఇంచార్జ్ అల్లూరి వెంకటపతి రాజు

**కౌతాళం, నవంబరు 20(నవభూమిన్యూస్):** ప్రతిఒక్కరూ టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని, సభ్యత్వం పొందిన వారికి పార్టీ అండగా ఉంటుందని క్లస్టర్ 3 ఇంచార్జ్ అల్లూరి వెంకటపతి రాజు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కౌతాళంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో క్లస్టర్ 3 ఇంచార్జ్ అల్లూరి వెంకటపతి రాజు పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు ప్రతిఒక్కరు సభ్యత్వం చేసుకోవాలని, దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు లేని గుర్తింపు, భరోసా తెలుగుదేశం పార్టీ ఇస్తుందన్నారు. వంద రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షల ప్రమాద బీమా, సాధారణ మరణానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ కార్యకర్తలకు వారి కుటుంబసభ్యులకు విద్య,వైద్యానికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,క్లస్టర్ 3 ఇంచార్జ్ అల్లూరి వెంకటపతి రాజు , రాజనంద్, ఈరన్న, గురు, బాషా, వీరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా స్టేడియాన్ని

# ఏర్పాటు చేయండి

◆ **అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**అనంతపురం బ్యూరో నవంబర్ 20 నవభూమి** పుట్టపర్తి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి జిల్లా కేంద్రంలో ఒక అంతర్జాతీయ స్థాయి స్టేడియం ఏర్పాటు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి క్రీడాకారుల సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడలపై ఎంతో ఆసక్తి ఉన్న ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో క్రీడాకారులకు కొదవలేదు కానీ క్రీడా మైదానము లేక పలువురు క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలిపారు. ఈ ప్రాంతంలో హాకీ , ఫుట్ బాల్ ,వాలీబాల్ , కోకో ,కబడ్డీ ,క్రికెట్ ,టెన్నిస్ తోపాటు వివిధ క్రీడా రంగాల్లో ఎంతోమంది యువతీ యువకులు రాష్ట్ర స్థాయి ,దేశ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ఎమ్మెల్యే సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.పుట్టపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంచి క్రీడా స్టేడియాన్ని ఏర్పాటు చేస్తే మరెంతో మంది క్రీడాకారులు తయారు అవుతారని ప్రభుత్వానికి వెల్లడించారు. యువతీ యువకులను వివిధ క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమైనా చర్యలు తీసుకొనే అవకాశం ఉందా అని సంబంధిత మంత్రిని అడిగారు. అదేవిధంగా సాధారణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగ నియమకాల్లోనే కాకుండా ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వం క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ప్రకారం వీరికి ఉద్యోగ నియామకాల్లో ఎంత కోటా అమలు చేస్తున్నారో తెలపాలని సభ ద్వారా కోరారు. దేశ రాష్ట్రస్థాయిలో క్రీడ పోటీల్లో రాణించి మెడల్ సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి సౌకర్యాలు ,నగదు ప్రోత్సాహాన్ని కల్పిస్తున్నారో వాటి వివరాలను సభ ద్వారా తెలపాలని సంబంధిత మంత్రిని కోరారు. మంచి క్రీడాకారులను తయారు చేయాలంటే వారికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వాల్సి ఉంది .ముఖ్యంగా ఇలాంటి శిక్షణ ఇచ్చే శిక్షకులు నేతాజీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ లో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొంది ఉండాలి. అలాంటిది రాష్ట్రంలో పనిచేసే చాలామంది శిక్షణ ఇచ్చే వారు కేవలం 6 వారాలు మాత్రమే శిక్షణ పొంది ఉద్యోగంలో చేరుతున్నారు. సామర్థ్యం కలిగిన ప్రమాణాలతో శిక్షణ తీసుకొని నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉంది .ఎన్ ఐ ఎస్ ట్రైనింగ్ సెంటర్లో ఇలాంటి వారికి ప్రభుత్వమే అన్ని ఖర్చులూ భరించి అండగా నిలిచి శిక్షణ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా అని ఎమ్మెల్యే అడిగారు.అదేవిధంగా రాష్ట్రంలో వివిధ రంగాల్లో 30 సంవత్సరాలుగా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న వారిని గుర్తించి అలాంటి వారిని ఈ ప్రభుత్వం ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసే అవకాశం ఏమైనా ఉన్నాయా అని సభ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.

## ఎస్ఎస్‌బిఎన్‌లో 80వ వసంతోత్సవ వేడుకలు

- ◆ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పరుచూరి
- ◆ జనవరి 3,4,5 తేదీల్లో మూడ్రోజుల పాటు వేడుకలు
- ◆ హాజరుకానున్న కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు
- ◆ వసంతోత్సవాలను పండుగలా నిర్వహిస్తాం

**అనంతపురం నవంబర్ 20 నవభూమి** శ్రీ సాయిబాబు జాతీయ పాఠశాల, కళాశాలల 80వ వసంతోత్సవాలకు దాదాపు 80 దశాబ్దాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీకారం చుట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కళాశాల ఆవరణంలో మూడు రోజుల పాటు వేడుకలను నిర్వహించేందుకుసిద్ధమయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల, కళాశాలల్లో చదువుకొని దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు, ఐఏఎస్ అధికారులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం పలికేలా పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఎస్ ఎస్ బి ఎన్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల సంఘం బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించింది. సంఘం జిల్లా అధ్యక్షుడు పరుచూరి రమేష్ బాబు మాట్లాడుతూ... 1945లో ఆదినారాయణ శ్రీ సత్యసాయిబాబా జాతీయ ఉన్నత పాఠశాలను స్థాపించడం జరిగిందన్నారు. ఎంతో ఉన్నతమైన, విలువలు కలిగిన విద్యాను అందించాలనే సంకల్పంతో ఆయన పాఠశాలను ప్రారంభించారన్నారు. కాలక్రమేనా పాఠశాల కాస్త జూనియర్ కళాశాలగా, డిగ్రీ, పీజీ కళాశాలగా వృద్ధి చెందిందన్నారు. జమ్మి చెట్టు నీడన, బండ్ల చాటున సాగిన పాఠశాల నేడు మహావృక్షంలా తయారైందన్నారు. అలాంటి విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు ప్రతి ఏడాది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటూ వారి వారి జ్ఞాపకాలను నెమరేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎంతో మంది కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు, డీఎస్పీలుగా స్థిరపడ్డారన్నారు. ఈ నేపథ్యంలోనే ఆ పూర్వ విద్యార్థులతో పాటు... చదువులు నేర్పించిన పూర్వ ఆచార్యులు అందరూ కలిసి 80 వసంతోత్సవాల పేరిట పూర్వ విద్యార్థుల, ఆచార్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతోందన్నారు. జనవరి 3వ తేదీన పాఠశాల వేడుకలు, జనవరి 4వ తేదీన జూనియర్ కళాశాల వేడుకలు, జనవరి 5వ తేదీన డిగ్రీ, పీజీ కళాశాలల ఆత్మీయ సమ్మేళన వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన ప్రతిఒక్క విద్యార్థి ఎక్కడున్నా మూడ్రోజుల పాటు నిర్వహించే వేడుకల్లో పాల్గొని ఓ పండుగలా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు పీఎల్ఎన్రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్ఆర్ నాగభూషణం, కార్యదర్శి సుంకు వేణుగోపాల్, సహాయ కాంర్యదర్శులు శివచంద్ర, అన్నపూర్ణ, కోశాధికారి చంద్రశేఖర్ గుప్తలతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## విధ్యార్థుల జీవితంలో అక్షరాలు ఆటలు సమానం




**బాపట్ల నవభూమి–:** అక్షరాల పట్ల ఉన్న ఆసక్తి ఆటల పట్ల కూడా కలిగి ఉండాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి.కరుణ సాగర్ పేర్కొన్నారు.వ్యవసాయ కళాశాలలో జరిగిన రెండవ దశ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ అంతర్ కళాశాలల క్రీడల పోటీల ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు.విద్యార్థులు దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని,అది వారి మానసిక శక్తిని పెంపొందిస్తున్నారు.ఆ శక్తే వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు.ప్రతి రోజు వ్యాయామం చేస్తూ త్వరలో జరగనున్న సదరన్ జోన్ క్రీడల పోటీలకు సమాయత్తం కావాలన్నారు.గౌరవ అతిథిగా పాల్గొన్న ఐ.టి.సి సీనియర్ మేనేజర్ వి.వి.ఆర్ దీక్షిత్ మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహపూర్వక వాతావరణం లభిస్తుందన్నారు.ఫీజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ హెడ్ డాక్టర్ ఆర్.రవికాంత్ రెడ్డి విద్యార్థుల క్రమశిక్షణ వలన మాత్రమే ఈ నాలుగు రోజులపాటు పోటీలను సమర్ధవంతంగా నిర్వహించగలిగామన్నారు. సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనా రాణి మాట్లాడుతూ అన్ని వసతులతో కూడిన క్రీడా ప్రాంగణాల వలన ఇక్కడి విద్యార్థులు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించ గలుగుతున్నారన్నారు. డాక్టర్ జి.వినయ్ కుమార్ క్రీడా బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, డాక్టర్ డి.వి. సాయిరాం కుమార్ సాంస్కృతిక విజేతల బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.డి.స్మిత్, కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ శ్రీ రేఖ వందన సమర్పణ చేశారు.

## తుపాను హెచ్చరిక నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల నవభూమి–:** తుపాను హెచ్చరిక నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా,మండల స్థాయి అధికారులతో కలెక్టర్ బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు.మత్స్యకారులు వేట కొరకు సముద్రంలోకి వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ ప్రకటించారు.బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోని ఏర్పడదంతో వాతావరణ శాఖ నుంచి హెచ్చరికలు వచ్చాయన్నారు.అల్పపీడనం తపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఈనెల 27వ తేదీ వరకు సముద్రంలోకి మత్స్యకారులను వెళ్ళనివ్వరాదని చెప్పారు.ఇప్పటికే వేటకు వెళ్లి ఉన్న మత్స్యకారులు వెంటనే బయటకు పిలిపించాలని ఆదేశించారు.ఒక్కరికి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. చేతికి అందివచ్చిన ధాన్యం పంటను 22 నుంచి 27వ తేదీ వరకు కోయరాదన్నారు. రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ప్రమాదవశాత్తు వర్షాలకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినా,రహదారులు దెబ్బతిన్నా తక్షణమే పునరుద్ధరించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు.ఈ వీక్షణ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు,మండల తహసిల్దార్లు,ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## రైతుకు రక్షణ కవచం

# పంటల బీమా

- పంటల బీమాపై రైతులకు అవగాహన కల్పించాలి
- పంటలబీమా నమోదుకు ఆఖరు తేదీ డిసెంబర్ 15
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, నవంబర్ 20 నవభూమి** పంటల బీమా రైతులకు రక్షణ కవచంలా ఉంటుందని, పంటల బీమాపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో క్రాప్ ఇన్సూరెన్స్ పై జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ (డిఎల్ఎంసి) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంటల బీమా పథకం, రబీ : 2024- 25, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్) పట్ల రైతులకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పంటల బీమా వల్ల తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయినా ఆర్థిక సహాయం అందించడం, వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనావేసి బీమా పరిహారాన్ని చెల్లించడం, ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకంలో చేరడానికి అర్హులని, ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. ఎంపిక చేసిన పంటలకు బీమా చేసిన మొత్తానికి రైతు 1.5 శాతం చెల్లించాలని, వాణిజ్య, ఉద్యాన పంటలకు 5 శాతం రైతు చెల్లించాలన్నారు. పంటల బీమా నమోదుకు ఆఖరు తేదీ డిసెంబర్ 15 అని, అప్పటిలోగా పంటల బీమా నమోదు చేసుకునేలా చూడాలన్నారు.పంటలకు ఏ రోగం వస్తే ఏం చేయాలి అనేది కరపత్రాలు ముద్రించాలని, రైతులకు పంపిణీ చేయాలన్నారు. రైతు సేవ కేంద్రాల్లో కరపత్రాలను నోటీస్ బోర్డులలో, టీవీలలో ప్రదర్శించాలన్నారు. గ్రామస్థాయి అధికారులతో వాట్సప్ గ్రూప్ తయారు చేయాలని, దాని ద్వారా పంటల బీమాపై ప్రచారం నిర్వహించాలన్నారు. పంటల బీమా అంటే ఏమిటి, దాని వల్ల కలిగే ఉపయోగం, లబ్ధి గురించి రైతులకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. అన్ని మండలాల రైతులు, వ్యవసాయ అధికారులతో డివిజన్ స్థాయిలో పంటల బీమాపై వర్క్ షాప్ నిర్వహించాలని ఆదేశించారు. రైతులందరితో పంటల బీమా నమోదు చేయించేలా బీమా కంపెనీలు కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. పంటల బీమాకు సంబంధించి కాల్ సెంటర్ ఏర్పాటుచేసి హెల్ప్ లైన్ నెంబర్ పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ఈ పంట నమోదు జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు.వాతావరణ ఆధారిత బీమాకు సంబంధించి మామిడి పంటకు రైతు వాటాగా 1,650 రూపాయలు ఎకరాకు ప్రీమియం చెల్లిస్తే 33 వేల రూపాయల బీమా మొత్తం ఉంటుంది. టమోటా పంటకు 1,600 ఎకరాకు ప్రీమియం చెల్లిస్తే 32 వేల రూపాయలు బీమా ఉంటుంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద దిగుబడి ఆధారిత బీమాకు సంబంధించి వేరుశనగ పంటకు 1.5 శాతం చొప్పున రైతు వాటా ఎకరాకు 480 చెల్లిస్తే 32 వేల రూపాయల బీమా లభిస్తుంది. జొన్న పంటకు సంబంధించి రైతు ఎకరాకు 315 రూపాయలు చెల్లిస్తే 21 వేల రూపాయలు, మొక్కజొన్న పంటకు సంబంధించి రైతు ఎకరాకు 525 రూపాయలు చెల్లిస్తే 35 వేలు, వరి పంటకు 630 రూపాయలు చెల్లిస్తే 42 వేలు, శనగల పంటకు ఎకరాకు ప్రీమియం 450 రూపాయలు చెల్లిస్తే 30 వేల రూపాయల బీమా ఉంటుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.ఈ సందర్భంగా పంటల భీమా చేయండి.. రక్షణ కవచం పొందండి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడమే నా లక్ష్యం

- విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి
- ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు వెల్లువ





**పర్చూరు, నవంబర్ 20 (నవభూమి)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. విజనరీ లీడర్ అంతర్జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ విజనరీ లీడర్ అవార్డు తన బాధ్యతను పెంచిందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అపారా అనుభవం విజన్ కలిగిన చంద్రబాబు నేతృత్వంలో పనిచేయడం తన అదృష్టం అన్నారు. సీఎం చంద్రబాబు తనకు మార్గదర్శి అన్నారు. ఆయన పనితీరు విజన్ ఆలోచనలు అపార అనుభవం నన్ను రాజకీయాల వైపు నడిపించిందన్నారు. చంద్రబాబు స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన తాను ప్రజాసేవ, అభివృద్ధి సంక్షేమ దిశగా పనిచేశానన్నారు. తన అవార్డుకు ఇవే గీటు రాయి అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు యజ్ఞం చేస్తున్నారన్నారు. అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని వివరించారు. చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ గా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఆధారితమైన పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు, అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తానన్నారు.

## ఉద్యోగాల భర్తీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నం

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల నవభూమి-:** అంగన్వాడి కార్యకర్తలు,ఆయాల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.అంగన్వాడి కార్యకర్తలు,ఆయాల ఇంటర్వ్యూ కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఇంటర్వ్యూలకి 109 మంది అభ్యర్థులు హాజరయ్యారు.రెండు అంగన్వాడి కార్యకర్తల ఉద్యోగానికి ముగ్గురు హాజరు కాగా, 44 ఆయాల ఉద్యోగాలకు 106 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మహిళ శిశు అభివృద్ధి శాఖ పీడీ ఉమా,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ,శివ దీక్షా దారులకు భిక్షాటన కార్యక్రమం



**మాడుగుల నవంబర్ 20 నవభూమి** గ్రామం లోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రోజు కావడంతో బుదవారం స్థానిక గ్రామానికి చెందిన జనసేన నాయకులు రాకేటి నూకరాజు భారతి దంపతులు అయ్యప్ప స్వామి దీక్షా దారులకు భిక్ష , శివ దీక్షా దారుల కు(నారాయ ణ సేవ)భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా అయ్యప్ప స్వామి వారి కి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక షిర్డి సాయిబాబా ఆలయం లో గురు స్వామి బొమ్మిశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి దీక్షా దారులు , శివ దీక్షా దారులు విచ్చేసి స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు..ఎస్సై మహమ్మద్ రఫీ



**మేదరమెట్ల-నవభూమి:** పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన పోస్టులు పెడితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహమ్మద్ రఫీ బుధవారం హెచ్చరించారు. ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సప్ గ్రూపులపై ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు ఎస్సై చెప్పారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి ఉండాలని ఎస్సై మహమ్మద్ రఫీ సూచించారు. అలాగే మెదరమెట్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. నైట్ పెట్రోలింగ్ ను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

### రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో

# కూటమి ప్రభుత్వం విఫలం

- కూటమి ప్రభుత్వం అప్పులను సాగు చూపించి.. బడ్జెట్ కేటాయింపులు నామ మాత్రమే
- నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- బడ్జెట్‌లో సూపర్ సిక్స్ హామీలకు మొండి చెయ్యి




**నెల్లూరు,నంబర్ 20,(నవభూమి)::** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,అలాగే బడ్జెట్ లో సూపర్ సిక్స్ హామీలకు మొండి చెయ్యి మిగిల్చిందని నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు.నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు కూటమి ప్రభుత్వం అప్పులను సాకుగా చూపి.. బడ్జెట్ కేటాయింపులు నామ మాత్రమే కేటాయించారన్నారు. చంద్రబాబు నాయుడు గత ఐదేళ్లలో 2లక్షల 50వేల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే.. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి కేవలం 330000 కోట్ల రూపాయలు మాత్రమే అప్పు చేశారన్నారు.ఎందుకు జగన్మోహన్ రెడ్డి ని వదులుకున్నామా.. చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలను ఎందుకు నమ్మామా అని ఈరోజు ప్రజలంతా ఆలోచిస్తున్నారని అన్నారు.తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకి 15000 రూపాయలు ఇస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు బడ్జెట్లో ఆ పథకానికి కేవలం నామ మాత్రపు నిధులు మాత్రమే విడుదల చేశారని అన్నారు.ఆడబిడ్డకు ప్రత్యేక నిధి కింద 1500 ఇస్తానన్న పథకానికి పూర్తిగా మంగళం పాడారన్నారు.రైతు భరోసా పథకానికి 11వేల కోట్లు అవసరం కాక.. బడ్జెట్లో కేవలం 1000 కోట్లు మాత్రమే కేటాయించి.. రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. లాంటి పథకాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తీయబట్టారు.ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐఆర్ ఇస్తానని,ప్రతి నెల ఒకటో తారీఖున వేతనాలు ఇస్తామని చెప్పినప్పటికీ అవేమీ అమలుకు నోచుకోవడం లేదని మండిపడ్డారు.ఈరోజు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో సీఎం చంద్రబాబు నాయుడు విఫలమయ్యారన్నారు.నెల్లూరు నగర నియోజకవర్గంలో నెల్లూరును అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పిన మంత్రి నారాయణ అభివృద్ధిని మరిచారని విమర్శించారు.తమ ప్రభుత్వంలో 100 కోట్ల రూపాయలతో జాఫర్ సాహెబ్ కెనాల్, సర్వేపల్లి కాలువలకు రివిట్మెంట్ వర్క్ చేపట్టడంతో పాటు.. వాకింగ్ ట్రాక్ బ్యూటిఫికేషన్ శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు.అయితే మంత్రి నారాయణ అభివృద్ధి పనులు మరచి సర్వేపల్లి కాలువ వెంబడి తనవారికి లబ్ధి చేకూర్చేలా దుకాణాలు ఏర్పాటు చేసి ఆక్రమణలకు తెరలేపుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల నిర్వహణ సరిగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి





**బాపట్ల-నవభూమి-:** పాఠశాలల నిర్వహణ సరిగా ఉండాలని,విద్యార్థులు చక్కగా చదువుకునే అవకాశాలు కల్పించాలని కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు.మండలంలోని చెరుకుపల్లి,గుల్లపల్లి,కావూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.చెరుకుపల్లి మండలంలో చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణను ఆ పాఠశాలకు సంబంధించి టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు,పేరెంట్ మీటింగ్ నిర్వహణ,పాఠశాల క్రీడా ప్రాంగణం వివరాలు, ఆ ప్రాంగణం వ్యాసార్థం,పాఠశాల కాంపౌండ్ వాల్ పడిపోవుటకు గల కారణాలు, పునః నిర్మాణానికి తీసుకున్న చర్యలు,టాయిలెట్ల పరిశీలన వాటి నిర్వహణ,మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట గది పరిశీలన,తరగతి గదుల పరిశీలన,విద్యార్థుల సామర్థ్యం పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తదుపరి చెరుకుపల్లి మండలం గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆ పాఠశాల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు.టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క వివరాలు,పాఠశాల యొక్క ల్యాబ్ సందర్శన,ల్యాబ్ లోని పరికరాల వివరాలు వాటి యొక్క పనితీరు ల్యాబ్ యొక్క ఉద్దేశం,వినియోగంపై ఉపాధ్యాయులకు సూచన చేశారు.వంటగది, డైనింగ్ హాల్,కంప్యూటర్ రూమ్,తరగతి గదుల పరిశీలన,పరిసరాల పరిశీలన, ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు గదుల పరిశీలించారు.కావూరి ఉన్నత పాఠశాల సందర్శించి టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క వివరాలు ఆయా తరగతులలో విద్యార్థుల సంఖ్య,పాఠశాల పనితీరు,వంటగదిని పరిశీలించారు.టాయిలెట్ల పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.తల్లిదండ్రుల సమావేశల నిర్వహణపై పాఠశాల ప్రధానోపాధ్యాయుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాపట్ల, పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను సందర్శించి,విద్యార్థుల యొక్క సంఖ్య, ప్రస్తుత హాజరైన విద్యార్థుల సంఖ్య, ఆటస్థల పరిశీలన,విస్తీర్ణం,క్రొత్తగా నిర్మాణం చేపట్టిన భవన వివరాలపై ఆరా తీశారు.భవనం త్వరగా పూర్తి చేయడానికి గుత్తేదారుడికి ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,ఇన్ ఛార్జ్ జిల్లా విద్యా అధికారి చీరాల ఉప విద్యా అధికారి ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దినేష్ రెడ్డి పడిన కష్టాన్ని,చేసిన త్యాగాన్ని తెలుగుదేశం పార్టీ గుర్తించింది

### ప్రతిపక్షంలో కష్టనష్టాలను తెలుసుకున్న నేత పోలంరెడ్డి దినేష్ రెడ్డి

### నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు,నవంబర్ 20,(నవభూమి)::**విజయవాడ ఏపీఐఐసీ కాలనీలో గల ఏపీ మార్క్ఫెడ్ బిల్డింగ్ లోని రెండవ అంతస్తులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పొలం రెడ్డి దినేష్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి నాశ్యం మహమ్మద్ ఫరూక్ తో కలిసి బాధ్యత స్వీకరణ మహెూత్సవంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూ,దినేష్ రెడ్డి పడిన కష్టాన్ని,చేసిన త్యాగాన్ని తెలుగుదేశం పార్టీ గుర్తించిందని,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్ట నష్టాలను తెలుసుకున్న వ్యక్తి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అని, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఇచ్చిన బాధ్యతలను దినేష్ రెడ్డి విజయవంతంగా నిర్వహిస్తారని నమ్ముతున్నామని పేర్కొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ కె.అప్పారావు

**మాడుగుల నవంబర్ 20 నవభూమి** మాడుగుల : మండలం లోని తాటిపర్తి ఆశ్రమ పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రాన్ని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ శోభారాణి తో కలిసి ఎంపిడిఓ కె.అప్పారావు ఆకస్మికంగా పరిశీలించారు. మండలం లోని 8 రోజులు నిర్వహించ తలపెట్టిన ఆధార్ నమోదు కేంద్రాలను అవసరమైన ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.విద్యార్థులతో పాటు స్థానికులు ఎవరైనా ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని ఉపయోగించుకోవచ్చుని ఆయన అన్నారు.ఆధార్ కార్డు లో పుట్టిన తేది తో పాటు అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.



# భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందిద్దాం



జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్లనవభూమి–:** మనందరం ప్రకృతిని ప్రేమిద్దాం..కాపాడదాం.. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందిద్దామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం బుధవారం సూర్యలంక సమీపంలోని నగరవనంలో జరిగింది.జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటగా మరి కొంతమంది జిల్లా అధికారులు ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులంతా సహపంక్తి భోజనం చేశారు.పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఆగస్టు 30 నుంచి వన సమారాధన వరకు విస్తృతంగా మొక్కలు నాటాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారని జిల్లా కలెక్టర్ చెప్పారు.రాబోయే తరాలకు మంచి పర్యావరణం అందించడానికి ఇప్పుడు నాటే మొక్కలు ఎంతో ఉపయుక్తం అవుతాయన్నారు.మనందరం ప్రకృతిని ప్రేమించి చెట్లను, జంతువులను, వృక్షాలను సంరక్షించాలన్నారు.వనాలను రక్షించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. పరిశ్రమల స్థాపనలతో గడిచిన 155 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా రెండు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగిందన్నారు. ఉష్ణోగ్రతలలో మార్పులను నియంత్రించాలంటే విస్తృతంగా మొక్కలు నాటాలని గ్లోబల్ వార్మింగ్ ప్రకటించిందన్నారు.వన సంరక్షణపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు.అటవీశాఖ ద్వారా 63 వేల మొక్కలు నాటినట్లు తెలిపారు.ఇతర శాఖల ఆధ్వర్యంలోనూ జిల్లాలో విస్తృతంగా మొక్కలు నాటాలని చెప్పారు. ముఖ్యంగా సూర్యలంక బీచ్లో అందమైన వనం ఏర్పాటు లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలన్నారు.బీచ్ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతారని,పర్యావరణం పచ్చగా ఉంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.పర్యావరణం కాపాడటంలో భాగంగా పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రత పాటించడానికి అధికారులంతా కంకణబద్ధులు కావాలన్నారు.అటవీశాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు జరపడం సంతోషదాయకమన్నారు. అధికారులంతా వనంలో కొంత సమయం గడిపేలా కార్తీక వన సమారాధన నిర్వహించడం అభినందనీయమని జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ అన్నారు.అధికారులంతా భక్తి భావంతో కార్యక్రమంలో పాల్గొన్నారని,తద్వారా మరింత ప్రత్యేకత సంతరించుకుందన్నారు. మనకు,మన కుటుంబానికి, జిల్లా ప్రజలకు మంచి జరగాలని కార్తీక వన సమారాధన జరుపుకోవడం సంతోషదాయకమని జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య చెప్పారు.కార్తీక వన సమారాధనలో ఒకరోజు చెట్ల కింద భోజనం చేయడం మంచి సంప్రదాయంగా కార్యక్రమాలు జరగడం శుభ పరిణామం అని బాపట్ల ఆర్డిఓపి గ్లోరియా చెప్పారు.ప్రతి ఒక్కరూ సముద్రంలో పుణ్య స్నానాలు ఆచరించి, భవిష్యత్తు కొరకు పూజలు నిర్వహిస్తారన్నారు.తద్వారా భవిష్యత్తు ఆనందంగా నడుపుతారని వివరించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### బాలికపై అత్యాచారం ఘటనలో

# నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష

**బాపట్ల నవభూమి–:** చిన్నగంజాం మండలం సంతరావురు గ్రామంలో చదువుకుంటున్న 6 ఏళు వయస్సు ఉన్న మైనర్ బాలికపై 2018 ఏడాదిలో పాఠశాల వద్ద ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన దుడ్డు చిన్నబ్బాయి మైనరు బాలికకు మాయమాటలు చెప్పి స్కూలు వెనక ఉన్న తుమ్మ చెట్లలోనికి తీసుకొని వెళ్ళి అత్యాచారం చేస్తుండగా అదే పాఠశాలలో చదువుకుంటున్న బాలుడు చూసి కేకలు వేశాడు.దీంతో నిందితుడు బాలికను వదిలివేసి పరారైయ్యాడు. బాలిక ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులకు విషయం చెప్పగా చిన్నగంజాం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అప్పటి చీరాల డిఎస్పీ వి. శ్రీనివాసరావు దర్యాప్తు ప్రారంబించి మైనర్ బాలికను, ఫిర్యాదిని, ఇతర సాక్షులను విచారించి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. నేరస్థలమును క్షుణ్ణంగా పరిశిలించి నిందితుడిపై మోపబడిన అభియోగాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించి అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినారు. నేర స్థలంలో, బాధితురాలు, నిందితుడి వద్ద సేకరించిన భౌతిక సాక్షాదారాలను నిపుణుల పరిశీలనకు పంపి నిపుణులు ఇచ్చిన నివేదికను ఇతర సాక్షాదారాలతో పొందుపరిచి సంబంధిత కోర్ట్లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసు ఒంగోలు స్పెషల్ కోర్ట్ ఫోక్సో కోర్టులో విచారణకు రాగ జిల్లా ఎస్పీ తుషార్ డూడ స్వీయ పర్యవేక్షణలో ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి రమణయ్య, చిన్నగంజాం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.రమేష్, కోర్టు కానిస్టేబుల్ జి.నాగేశ్వరరావులు సాక్షులు సరైన పద్ధతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీధు ఇచ్చి, సరైన సమయంలో కోర్టులో హాజరు పరిచారు. స్పెషల్ పిపి.వెంకటేశ్వర్లు కోర్టులో వాదించి నిందితునిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారు. ఒంగోలు 7వ ఏ.డి.జె, ఎఫ్.ఏ.సి స్పెషల్ కోర్ట్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి రాజా వెంకటాద్రి సాక్షులు చెప్పిన సాక్ష్యం, దర్యాప్తు అధికారి సేకరించిన భౌతిక ఆధారాలను పరిగణలోకి తీసుకొని బుధవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,000 జరిమానా విధిస్తున్నట్లు తీర్పు వెలువరించారు. బాధితురాలికి ప్రభుత్వం నుండి రూ.7,00,000 నష్టపరిహారం ప్రకటించారు.



కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి, ముద్దాయిని అరెస్ట్ చేసి, భౌతిక సాక్షాదారాలను కోర్టు వారికి సమర్పించి, సమర్థవంతంగా ట్రయిల్ మానిటరింగ్ నిర్వహించి నిందితుడికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని, పీపీని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.